


**దర్వేశిపురం రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా**


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

గురువారం | 25 జూన్ , 2026 | పేజీలు : 6


# మదర్ డైరీ చైర్మన్ 'కుంభం' అనుచరుల ఫైర్!

## భువనగిరిలో ప్రెస్ మీట్ పెట్టి.. లోకల్ ఎమ్మెల్యేను విస్మరిస్తారా?

## చైర్మన్ ఒంటెద్దు పోకడలపై క్యాడర్ కస్సుబుస్సు

## ఆలేరు ఎమ్మెల్యేతో దోస్తీ.. భువనగిరిపై సవతి తల్లి ప్రేమ!

## సంక్షోభంలో సంస్థ.. అయినా మారని 'ఏకపక్ష' వైఖరి





**ప్రజాపక్షం/భువనగిరి :** మదర్ డైరీ చైర్మన్ వైఖరిపై యాదాద్రి భువనగిరి జిల్లా రాజకీయాల్లో ఒక్కసారిగా వేడి రాజుకుంది. స్థానిక భువనగిరి ఎమ్మెల్యే (కుంభం అనిల్ కుమార్ రెడ్డి) వర్గం చైర్మన్ తీరుపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. భువనగిరి నియోజకవర్గ కేంద్రంలోనే ప్రెస్ మీట్ పెట్టి.. ఇక్కడి ఎమ్మెల్యేను కనీసం సంప్రదించకుండా, ఆహ్వానించకుండా విస్మరించడంపై క్యాడర్ గుర్రుమంటోంది. రెండు జిల్లాల పరిధిలోని మదర్ డైరీ వ్యవహారాల్లో భువనగిరి ఎమ్మెల్యేకు అస్సలు ప్రాధాన్యత ఇవ్వడం లేదంటూ స్థానిక నేతలు మండిపడుతున్నారు.

నిజానికి మదర్ డైరీ మనుగడ సాగిస్తోందంటేనే అది ఆలేరు, భువనగిరి నియోజకవర్గాల పరిధిలోని 80 శాతం మంది రైతులు పోసే పాల చలవే. భువనగిరి మండలం బసవపురం నుంచి కూడా మదర్ డైరీ బోర్డులో డైరెక్టర్ ప్రాతినిధ్యం ఉంది. గతంలో భువనగిరి, వలిగొండ, బీబీనగర్, పోచంపల్లి మండలాల్లోని పలు గ్రామాల నుంచి పెద్ద ఎత్తున పాలు సేకరించేవారు. అయితే, మదర్ డైరీ పాలక వర్గం తీసుకున్న అనాలోచిత నిర్ణయాలు, సాగిన అవినీతి అక్రమాల వల్ల సంస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయింది. దీంతో విసిగిపోయిన రైతులు ప్రైవేట్ డైరీల బాట పటారు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుని ఇటీవల మదర్ డైరీ నిర్వహణ బాధ్యతలను నేషనల్ డెయిరీ డెవలప్మెంట్ బోర్డ్‌కి అప్పగించింది. ఎన్డీడీబీ రంగంలోకి దిగిన తర్వాత పాల సేకరణ పెంచడంపై దృష్టి పెట్టాలని బోర్డుకు సూచించింది.

**ఐదుగురు ఎమ్మెల్యేలను కలుపుకోలేక..**

సంస్థకు పూర్వవైభవం తీసుకురావాలంటే జిల్లాలోని ఐదుగురు ఎమ్మెల్యేలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాల్సిన చైర్మన్.. ఆ దిశగా పూర్తిగా విఫలమయ్యారనే విమర్శలు వ్యక్తమవుతున్నాయి. కేవలం ఆలేరు ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్పు మాత్రమే ప్రసన్నం చేసుకునే పనిలో పడ్డారనే ఆరోపణలు వస్తున్నాయి. భువనగిరిలో ప్రెస్ మీట్ పెట్టి, కేవలం ఆలేరు ఎమ్మెల్యే సమక్షంలోనే '1000 లీటర్ల పాల సేకరణ చేసే సహకార సంఘాలకు లీటరుకు రూపాయి చొప్పున అదనంగా ఇస్తాం' అంటూ ఆఫర్లు ప్రకటించారు. రైతులు ప్రైవేట్ డైరీలకు కాకుండా మదర్ డైరీకే పాలు పోయాలని విజ్ఞప్తి చేశారు.

**'ఒంటెద్దు పోకడలు' సంస్థకే చేటు!**

'సొంత నియోజకవర్గ కేంద్రంలో కార్యక్రమం జరుగుతుంటే స్థానిక ఎమ్మెల్యేను పిలవకపోవడం ఏంటి? ఇది చైర్మన్ ఒంటెద్దు పోకడలకు, ఏకపక్ష నిర్ణయాలకు నిదర్శనం' అని భువనగిరి కాంగ్రెస్ శ్రేణులు బహిరంగంగానే విమర్శిస్తున్నాయి. చైర్మన్ అనుసరిస్తున్న ఇటువంటి సంకుచిత వైఖరి వల్లే మిగతా నియోజకవర్గాల ఎమ్మెల్యేలు మదర్ డైరీని, దాని పునరుద్ధరణను పెద్దగా పట్టించుకోవడం లేదనే చర్చ నడుస్తోంది. అందరినీ కలుపుకుపోవాల్సిన స్థానంలో ఉండి, గ్రూపు రాజకీయాలను ప్రోత్సహిస్తున్న చైర్మన్ వైఖరి మదర్ డైరీని మరింత సంక్షోభంలోకి నెట్టేలా ఉందంటూ డైరీ పరిధిలోని పాడి రైతులు సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. కాగా ఈ విషయమై బోనగిరి ఎమ్మెల్యే కుంభ అనిల్ కుమార్ రెడ్డిని అడగగా బోనగిరి మదర్ డైరీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ఉందన్న సమాచారమే తమకు తెలియదని చెప్పుకొచ్చారు. ఈ వివాదం రాబోయే రోజుల్లో ఎలాంటి రాజకీయ దుమారానికి దారితీస్తుందో చూడాలి.

# నల్లగొండ జిల్లాలో 'ప్రజా పాలన -ప్రగతి ప్రణాళిక' 99 రోజులు విజయవంతం


## జిల్లా అధికారులకు ప్రత్యేక అధికారి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ ప్రశంస




**ప్రజాపక్షం/నల్లగొండ :** నల్లగొండ జిల్లాలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమాన్ని అధికారులు అంకితభావంతో అమలు చేశారని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక శాఖ కార్యదర్శి, నల్లగొండ జిల్లా ప్రత్యేక అధికారి డాక్టర్ గౌరవ్ ఉప్పల్ ప్రశంసించారు. బుధవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో నిబంధనల ప్రకారం 99 రోజుల పాటు ప్రజాపాలప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని అమలు చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు,అధికారులు, ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వాములయ్యారని పేర్కొన్నారు. ముఖ్యంగా 10 అంశాలను తీసుకుని వారం ఒక్కో అంశాన్ని అమలు చేశామని, గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో అవగాహన సదస్సులు, ప్రజా ప్రతినిధులు, అధికారులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించామని వివరించారు. ప్రభుత్వ ప్రాధాన్య పథకాలను శాఖల వారీగా ప్రజలకు తెలియజేసి, లబ్ధిదారుల వివరాలు, ఇంకా లబ్ధి పొందని వారిపై అధ్యయనం చేశామన్నారు.ప్రజాపాలప్రగతి ప్రణాళిక కార్యక్రమం 99 రోజులతో ఆగిపోదు.ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ.నల్లగొండ జిల్లాలో ఈ కార్యక్రమం మంచి ఫలితాలను ఇచ్చిందన్నారు.ప్రజా పాలన కార్యక్రమంలో జిల్లాలో 591 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందని,రోడ్డు భద్రతపై ప్రజలకు పెద్ద ఎత్తున అవగాహన కల్పించారని,22 బాల్య వివాహాలను నిరోధించడం జరిగిందని, ర్యాలీలలో పెద్ద ఎత్తున విద్యార్థులు పా ల్గొన్నారని తెలిపారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్, జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్, ప్రణాళిక శాఖ సంచాలకులు షేక్ మీర, శిక్షణ సహాయ కలెక్టర్ శ్రీకాంత్ రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, జెడ్పీ సీఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, సీపీఓ శ్రీనివాస్ నాయక్, డిఎఫ్ఓ రాజశేఖర్,డీఆర్ఓ దశరథ్, డీపీఆర్ఓ వెంకటేశ్వర్లు ఉన్నారు.

# కాంగ్రెస్ బలోపేతానికి సమష్టిగా కృషి చేద్దాం

**ప్రజాపక్షం/నకిరేకల్ :** కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని ప్రభుత్వ విప్,మ్మెల్యే వేముల వీరేశం పిలుపునిచ్చారు. పార్టీ కష్టకాలంలో అండగా నిలిచిన సీనియర్ నాయకుల సూచనలు తీసుకుంటూ గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత పటిష్ఠం చేయాలని సూచించారు.బుధవారం నకిరేకల్ పట్టణంలోని పన్నాల గూడెం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ నూతన మండల, పట్టణ అధ్యక్షుల నియామక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వీరేశం మాట్లాడుతూ ప్రతి మండలం, పట్టణంలో పార్టీ సమావేశాలు నిర్వహించి కార్యకర్తలను సమన్వయం చేసుకోవాలని కోరారు. పార్టీ కోసం నిజాయితీగా పనిచేసే కార్యకర్తలను గుర్తించి ప్రోత్సహిస్తామని తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమంపై ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.అనంతరం నకిరేకల్ మండల అధ్యక్షుడిగా గాదగోని కొండయ్య, టౌన్ అధ్యక్షుడిగా లింగాల వెంకన్న, కేతేపల్లి మండల అధ్యక్షుడిగా ఎడ్ల ప్రవీణ్, కట్టంగూర్ మండల అధ్యక్షుడిగా సుంకరబోయిన వెంకన్న, నార్కట్‌పల్లి మండలమండల అధ్యక్షుడిగా గాయం శ్యాంసుందర్‌రెడ్డి, చిట్యాల మండల అధ్యక్షుడిగా జడల చిన్నమల్లయ్య, చిట్యాల టౌన్ అధ్యక్షుడిగా ఎద్దులపూరి కృష్ణలకు నియామక పత్రాలు అందజేశారు. ఈకార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత, టీపీసీసీ మేనిఫెస్టో కమిటీ సభ్యుడు చామల శ్రీనివాస్, మాజీ మున్సిపల్ చైర్మన్ చౌగాని రజిత శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## నేడు ఉస్తెల వీరారెడ్డి 8వ వర్ధంతి

**ప్రజాపక్షం/చింతలపాలెం** : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు అమరజీవి కామ్రేడ్ ఉస్తెల వీరారెడ్డి 8వ వర్ధంతి సభను మండల కేంద్రంలోని సోమిరెడ్డి వెంకట రెడ్డి స్మారక భవన్ సిపిఐ కార్యాలయం నందు నిర్వహిస్తున్నట్లు సిపిఐ మండల కమిటి బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ కార్యక్రమానికి సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు, మహిళా సమైక్య రాష్ట్ర అధ్యక్షురాలు ఉస్తెల సృజన హాజరవుతున్నట్లు పేర్కొన్నారు. ఈ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

## పాఠ్యపుస్తకాలు అందజేత



**ప్రజాపక్షం/అర్వపల్లి** : మండలంలోని రామన్నగూడెం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు బుధవారం గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న, మండల విద్యాశాఖాధికారి బాలు నాయక్ పంపిణీ చేశారు. విద్యార్థులకు రూ.5వేల విలువ చేసే నోట్ పుస్తకాలను ఉచితంగా అందజేసిన గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయురాలు మోర ఆనందను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నీరజ, ఉపాధ్యాయులు వెంకన్న, సిబ్బంది పాల్గొన్నారు.

## హెచ్‌పివి వ్యాక్సిన్ వేయించాలి



**ప్రజాపక్షం/అర్వపల్లి** : 14 సంవత్సరాలు నిండిన బాలికలకు తప్పనిసరిగా హెచ్‌పివి వ్యాక్సిన్ 100 శాతం అమలు చేయాలని జాతీయ కీటక జనిత వ్యాధుల నియంత్రణ కేంద్రీక అధికారి డాక్టర్ ప్రసిద్ధ జిల్లా క్వాలిటి మేనేజర్ డాక్టర్ భార్గవ్ అన్నారు. బుధవారం ఆయన స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల నూతనంగా మంజూరైన పల్లెదావకాన నిర్మాణాన్ని పనులను జాజిరెడ్డిగూడెంలోని ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ కేంద్రంలో విఐపి నేషన్‌ను మానిటర్ చేసి వ్యాక్సినేషన్ రికార్డులను కోల్డ్‌చైన్ నిర్వహణ తదితరులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైద్యాధికారి డాక్టర్ నగేష్ నాయక్, సిహెచ్ఓ బిక్షు నాయక్, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## నకిరేకల్ ఎంపిడిఓగా జి.బ్రహ్మాచారి



**ప్రజాపక్షం/నకిరేకల్** : నకిరేకల్ మండల పరిషత్ అభివృద్ధి అధికారిగా బుధవారం జి. బ్రహ్మాచారి బాధ్యతలు స్వీకరించారు.నాగర్ కర్నూల్ జిల్లా వంగూరు మండల రీడిప్లై ఎంపీడీవో గా పనిచేసిన బ్రహ్మాచారి పదోన్నతిపై నకిరేకల్ ఎంపీడీవో గా వచ్చారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని అధికారులు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## విద్యార్థులు సమయాన్ని వృథా చేయొద్దు



**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్** : సమయం చాలా విలువైనదని విద్యార్థులు సమయాన్ని వృదా చేయవద్దని జిల్లా ఎస్‌పి కె. నరసింహ సూచించారు. బుధవారం సూర్యాపేట పట్టణ పోలీసుల ఆధ్వర్యంలో డ్రగ్స్ నిర్మూలన అవగాహన కార్యక్రమంలో భాగంగా డ్రగ్స్ నిర్మూలనపై ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు విద్యార్థులకు అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. మంచి విద్యార్థి ఎల్లప్పుడూ ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేస్తారని, ఉపాధ్యాయుల తల్లిదండ్రుల కలలను నిజం చేయడానికి, లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమిస్తారని అన్నారు. విద్యార్థులు అనునిత్యం లక్ష్యం కోసం సాధన చేయాలన్నారు. చెడు వ్యసనాలకు చెడు అలవాట్లకు చెడు స్నేహాలకు దూరంగా ఉండాలని మంచి స్నేహితుని మంచి పుస్తకాన్ని ఎంచుకోవాలని సూచించారు. గంజాయి లాంటి డ్రగ్స్‌ను జీవితాలలోకి రానివ్వకూడదని అన్నారు. డ్రగ్స్ రహిత సమాజ స్థాపన డ్రగ్స్ రహిత సూర్యాపేట జిల్లా స్థాపన కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఉండాలని డ్రగ్ సంబంధిత సమాచారాన్ని స్థానిక పోలీసులకు లేదా 1908కు తెలిపాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రసన్నకుమార్, సిఐ వెంకటయ్య, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## స్వర్ణకార కార్పొరేషన్ కోసం వినతి



**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : తెలంగాణ ప్రభుత్వం స్వర్ణకార కార్పోరేషన్ ఏర్పాటు చేసి స్వర్ణకారులను ఆదుకోవాలని బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ శేషగిరిరావుకు మండల స్వర్ణకారులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు స్వర్ణకారులు మాట్లాడుతూ జిల్లా స్వర్ణకార సంఘం పిలుపు మేరకు వినతిపత్రం సమర్పించారు. తెలంగాణ రాష్ట్రం సాధించడంలో విశ్వబ్రాహ్మణ పాత్ర గణనీయమైనది, మాబతుకులు మారుతాయి అనుకుంటే దయనీయంగా మారింది జీఓ నెంబర్ 272 సవరణ చేసి పటిష్టం గా అమలు చేసి స్వర్ణకారులను దొంగబంగారం రికవరీ నుండి కాపాడాలని కోరారు. యాబై సంవత్సరాలు నిండిన వారికి 5 వేలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో స్వర్ణకారసంఘం మండల అధ్యక్షులు రాజుపేట రాజుబాబుచారి, ప్రధాన కార్యదర్శి శివకోటి సత్యనారాయణ చారి, ఉపాధ్యక్షులు తొగిటి బ్రహ్మానందసాగర్ చారి, కోశాధికారి చిట్లోజు లక్ష్మణాచారి, సహాయ కార్యదర్శి శివకోటి వేణు చారి, కార్యవర్గ సభ్యులు రాజుపేట వెంకటరమణ చారి, ఉల్లి వెంకటచారి, మారోజు శ్రీనివాస చారి పాల్గొన్నారు.

## పేదోడి సొంతింటి కల తీర్చిన ఘనత కాంగ్రెస్‌దే



**ప్రజాపక్షం/హాలియా:** పేదోడి సొంతింటి కల తీర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి అన్నారు.బుధవారం ఇబ్రహీంపేట పంచాయతీలో భాగమైన అలీనగర్లో ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం మాటలతోనే కోటలు నిర్మించి పేదోడి సొంతింటి కలను అడియాశలు చేసిందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఇందిరమ్మ ఇళ్ల మంజూరుతో గ్రామాలలో అర్హులైన పేదలు నిర్మించుకున్న ఇళ్ళతో కళకళలాడుతున్నాయని తెలిపారు. ఒక దశాబ్దం తర్వాత పేద ప్రజల సొంతింటి కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని గుర్తు చేశారు. దశలవారీగా అర్హులైన నిరుపేదలందరికీ ఇందిరమ్మ ఇళ్లతో సొంతింటి కల తీరనున్నట్లు చెప్పారు.ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి పులి యాలాద్రి, సుబ్బారావు,మహమ్మద్ అక్బర్, చాపల శ్రీనివాస్,మహమ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

## యూనిఫాం పంపిణీ

**ప్రజాపక్షం/నడిగూడెం:** మండలంలోని సిరిపురం గ్రామం అంగన్‌వాడీ 3వ కేంద్రంలో సర్పంచ్ వెంపటి రామారావు, అంగన్‌వాడీ టీచర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో చిన్నారులకు ప్రభుత్వం అందిస్తున్న యూనిఫాంలను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోషకహారం, ప్రీస్కూల్ విద్య, ఆరోగ్య సేవలను అందిస్తూ బాల్యంలోనే చిన్నారుల విద్యకు బలమైన పునాది వేయడంలో అంగన్‌వాడీ కేంద్రాలు కీలకపాత్ర పోషిస్తున్నాయని అన్నారు. ఉప సర్పంచ్ కె.రమేష్, ప్రైమరీ స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు ప్రవీణ, ఆయా పద్మ, చిన్నారులు పాల్గొన్నారు.





## పుస్తకాలు అందజేత

**ప్రజాపక్షం/అడ్డగూడూరు** : అన్నపూర్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అడ్డగూడూరు మండల కేంద్రంలో గల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఉన్న గ్రంథాలయంకు పుస్తకాలను అన్నపూర్ణ ఫౌండేషన్ సామాజిక కార్యకర్త బాలెంల బాబు మహాజన్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమాలకు సహకరిస్తున్న మా మిత్రులకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలుపుతూ విద్యార్థులు ఉన్నత చదువులు చదివి గొప్ప స్థాయికి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం , స్థానిక ఉప సర్పంచ్ వరిగడ్డి లోకేష్, సిపిఎం మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు పరమేష్ గూడెపు, గుగ్గిళ్ళ భరత్ పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో సొంతింటి కల

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్** : ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలతో సొంతింటి కల నెరవేరుతుందని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు. బుధవారం పట్టణంలోని 22వ వార్డు రాజీవ్‌నగర్‌లో లబ్ధిదారు సుధబత్తుల శివరంజని నాగరాజు నూతన ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. గత 10 సంవత్సరాల కాలంలో ఇల్లులేని నిరుపేదలు తీవ్ర ఇబ్బందులు గురయ్యారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో జిల్లా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో, ఏఐసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి నాయకత్వంలో సూర్యాపేట నియోజక వర్గంలో ఇల్లులేని ప్రతి ఒక్కరికి రూ. 5 లక్షల మంజూరు చేయించి సొంతింటి కల సహకారం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సిహెచ్ హన్మంతరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ యండి షఫీఉల్లా, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కుమ్మరికుంట్ల వేణుగోపాల్, వార్డు కౌన్సిలర్ ఎల్గూరి అలివేలు చంటిబాబు, కౌన్సిలర్లు నాగుల శ్రీనివాస్, గునగంటి హేమ సతీష్, చెంచల మణిలత శ్రీనివాస్, వల్దాసు లక్ష్మి శ్రీను పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలకు వెంపటి విద్యార్థుల ఎంపిక



**ప్రజాపక్షం/తుంగతుర్తి** : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల వెంపటి నుండి రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నలుగురు విద్యార్థులు తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలలకు అదిలాబాద్ క్రీడా పాఠశాలకు పుల్లూరు శివకేశవ, కరీంనగర్ క్రీడా పాఠశాలకు మాచర్ల సహస్ర, క్యాస్ట్రో, వరంగల్ క్రీడా పాఠశాలకు మడిపెద్ది వివేక్, రామనబోయిన ఈష ఎంపిక జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు భీవనపల్లి శ్రీనివాస్ తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి, విద్యార్థులను అభినందించి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా య బృందం మల్లెపాక రవీందర్, గట్టు మాధవి, నిమ్మరబోయిన నవీన, బండారు భవాని, జీడి అనిల్ కుమార్, మిట్టగడుపుల విక్రమ్, మాలోత్ కృష్ణ, గుండ్ల ఆంజనేయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యార్థులను ఆకర్షించేలా బోధన

**ప్రజాపక్షం/హాలియా** : ప్రీ ప్రైమరీ విద్యా విధానం లో ఉపాధ్యాయులు విద్యార్థులను ఆకర్షించేలా బోధన చేపడితే వారికి చదువుపై ఆసక్తి పెరుగుతుందని ఎంఈఓ రామచంద్రయ్య, జిల్లా కాంగ్రెస్ నాయకులు ఎడవల్లి నరేందర్ రెడ్డి అన్నారు.సామూహిక అక్షరాభ్యాసంలో భాగంగా బుధవారం ఇబ్రహీంపేటలోని ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన సామూహిక అక్షరాభ్యాసంలో చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రీ ప్రైమరీ విద్యను మరింత బలోపేతం చేసేందుకు విద్యా విధానంలో మార్పులు తీసుకు వస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపసర్పంచ్ సర్వర్, మాజీ మార్కెట్ డైరెక్టర్ మహమ్మద్ అక్బర్ ఖాన్, చాపల శ్రీనివాస్,కబడ్డీ క్రీడాకారుడు మహమ్మద్ అన్వర్ ఖాన్, వార్డు సభ్యులు అనుముల రాణి, డేరంగుల లక్ష్మమ్మ, చిత్రం సైదమ్మ, అంజద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.





## జీవితాలను నాశనం చేసుకోవద్దు

ప్రజాపక్షం/నేరేడుచర్ల: క్షణికానందం కోసం వ్యస నాల బారిన పడి బంగారు భవిష్యత్‌ను, జీవితాలను నాశనం చేసుకోవద్దని కోదాడ డిఎస్‌పి శ్రీనివాసరెడ్డి విద్యార్థులకు సూచించారు. బుధవారం నేరేడుచర్ల పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో డ్రగ్స్, మాదకద్రవ్యాల అలవాటు వల్ల కలిగే శారీరక, మాన సిక ఆరోగ్య నష్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ రవాణా, విక్రయాలు వినియోగానికి పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు ఉంటాయన్నారు. క్రిమినల్ కేసులు నమోదైతే ఉద్యోగ, ఉపాధి అవకా శాలు కోల్పోతారని స్పష్టం చేశారు. చదువుపై దృష్టి పెట్టి సమాజంలో ఉన్నత స్థానాలు అధిరోహించాల న్నారు. ఎవరైనా డ్రగ్స్ సరఫరా చేస్తున్నట్లు తెలిస్తే వెం టనే పోలీసులకు సమాచారం అందించి బాధ్యతయు తంగా ప్రవర్తించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ వెంకటరమణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

## ఘనంగా పీర్ల ఊరేగింపు



ప్రజాపక్షం/పెన్‌పహాడ్ : మండలంలోని అనంతారం గ్రామంలో కులమతాలకు అతీతంగా హిందువులు, ముస్లింలు కలిసి భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపులో పాల్గొని గ్రామంలో సందడి నెలకొల్పారు. విభిన్న కుల, మతాల ఐకమత్యమే తెలంగాణ రాష్ట్ర సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమని మండల ముస్లిం మైనార్టీ అధ్యక్షులు షేక్ మస్తాన్ అన్నారు. ఈ సందర్భంగా హారతి కాళ్ల గజ్జల గమ్మతి అంటూ డప్పు వాయిద్యాల మధ్య పీర్లు ఎత్తుకొని నృత్యం చేశారు. తదనంతరం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముజావర్ సోను, లతీఫ్, జాన్‌బి, సైదమ్మ, సొందుమియా, లతీఫ్, చాందు, లల్లి, నరేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## దుస్తులు పంపిణీ

ప్రజాపక్షం/నడిగూడెం: మండలంలోని వల్లాపురం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గ్రామ సర్పంచ్ కేసగాని సరిత లక్ష్మణ్ ఆధ్వర్యంలో చిన్నారులకు ఉచిత దుస్తులను బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ స్థాయి నుంచే పిల్లలకు పౌష్టికాహారం అందించడంతో పాటు మెరుగైన వసతులు కల్పించడమే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. చిన్నారుల ఆరోగ్య అభివృద్ధికి, విద్యాభివృద్ధికి అంగన్‌వాడీ కేంద్రాలు కీలక వేదికలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటీ చైర్మన్ మైనంపాటి ఉపేంద్రమ్మ, వార్డు మెంబర్ వాణి, ఉపా ధ్యాయులు పోలూరి సూరమ్మ, పసుపులేటి ఉపేందర్, నూకపంగు గోవిందమ్మ, అంగన్‌వాడీ ఆయా నర్సమ్మ పాల్గొన్నారు.



# ఓటరు జాబితా సవరణకు ప్రజల సహకారం కీలకం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : ఓటరు జాబితా సవరణలో ప్రజల సహకారం కీలకమని వారిచ్చే సమాచారం సరైనదిగా ఉంటే సర్‌విజయవంతమైనట్లే నని అసిస్టెంట్ ఎలక్ట్రోరల్ ఆఫీసర్ పి.శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ 2025లో భాగంగా ఓటరు సవరణ జాబితా సమర్థవంతంగా నిర్వహించేందుకు బుధవారం పోచంపల్లి మండలం లోని శ్రీ రామానంద తీర్థ గ్రామీణ సంస్థలో బిఎల్ఓ, సూపర్వైజర్లు, బూత్ లెవెల్ ఏజెంట్లకు ఒక రోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. రిటర్నింగ్ అధి కారి ఎం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్ర మంలో ఆయన ఓట్ల జాబితా సమగ్ర సవరణ కార్యక్ర మంలో పాల్గొనే సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడుతూ సర్వేలో బిఎల్ఓలు ఇంటింటికి వెళ్లినప్పుడు ఇంటి యజమానులు కుటుంబ సభ్యుల వివరాలు పక్కాగా నిజాయితీగా ఇవ్వాలని కోరారు. ఇచ్చిన పూర్తి వివ రాలు బిఎల్ఓలు సరిగ్గా ఫారాలలో పూర్తిచేసి డేటాను ఎంట్రీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ తడక వెంకటేశ్వర్లు ఎలక్ట్రోరల్ పరివేక్షణ అధికారి కె నర్సిరెడ్డి శిక్షకులు భూమయ్య, కోటేష్ ఆర్ఐలు సుధాకర్ రావు, సత్యనారాయణ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఉప్పునూతల వెంకటేష్ యాదవ్, టౌన్ అధ్యక్షులు భారత లవ కుమార్, మాజీ ఎంపిటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, కుడికాల బలరాం, రుద్ర చంద్రప్రకాష్ పాల్గొన్నారు.

# అమ్మనబోలు రూట్లో ఆర్టీసీ బస్సును పునరుద్ధరించాలి



ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట అమ్మన బోలు రూట్లో ఆర్టీసీ బస్సును తక్షణమే పునరుద్ధరించి విద్యార్థుల రవాణా సమస్యను పరిష్కరించాలని ఎస్ ఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం రాస్తారోకో నిర్వ హించి విద్యార్థులు నిరసన తెలిపారు. ఈ సంద ర్భంగా ఎస్ఎఫ్ఐ రామన్నపేట మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ మాట్లాడుతూ గత మూడు సంవత్సరాలుగా రామన్నపేటఅమ్మనబోలు రూట్లో ఆర్టీసీ బస్సు నడవకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. ఈ రూట్ పరిధిలోని 9 గ్రామాలకు చెందిన సుమారు 500 మంది విద్యార్థులు వివిధ విద్యాసంస్థల్లో చదువుకుం టున్నప్పటికీ, మండల కేంద్రానికి కనీస రవాణా సౌకర్యం లేక విద్యాభ్యాసానికి ఆటంకాలు ఏర్పడుతు న్నాయని తెలిపారు. ప్రభుత్వ, ఆర్టీసీ అధికారులకు పలుమార్లు వినతిపత్రాలు అందజేసినా సమస్య పరి ష్కారానికి చర్యలు తీసుకోకపోవడం బాధాకరమని అన్నారు.విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వెంటనే ఆర్టీసీ బస్సు సేవలను పునరుద్ధరించాలని, లేనిపక్షంలో ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో కలిసి జిల్లా కలెక్టర్ కార్యాలయం, డీఎం ఆఫీస్ ముట్టడి కార్యక్రమాన్ని చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యు రాలు పెద్ది అక్షిత, మండల నాయకులు పిట్టల నవీన్, అప్పం అభిరూప్, బూడిద యశ్వంత్, ముక్కిడి ప్రవీణ్, తుర్కపల్లి లోకేష్, అభినవ్, శ్రావ్య, అను ప్రియ, హారిక తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలి



ప్రజాపక్షం/నేరేడుచర్ల: రాష్ట్ర ప్రభుత్వం రైతులకు యూరియా కొరత లేకుండా చూడాలని బిఆర్ఎస్ పార్టీ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి అన్నారు. బుధవారం నేరేడు చర్ల పట్టణంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. యూరియాకు యాప్ పెట్టి సామాన్య రైతులను ఇబ్బందులకు గురి చేస్తు న్నారని మండిపడ్డారు. యదేశ్చగా యూరియా బ్లాక్ మార్కెట్ జరుగుతుందని, సుమారు కట్టకి 300 నుండి 400 రూపాయల వరకు మార్కెట్లో అమ్ముతు న్నారని తెలిపారు. మెట్రో ట్రైన్‌పై ప్రభుత్వ నిర్ణయం దారుణమని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రెండు ఏకమై తెలంగాణ రాష్ట్రాన్ని ఆగం చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కెవిఎన్‌రెడ్డి, సురేష్‌బాబు, దొండపాటి అప్పిరెడ్డి, చెన్నబోయిన సైదులు, చందమల్ల జయబాబు, కొప్పుల సైదిరెడ్డి, కడియం వెంకటరెడ్డి, శ్రీధర్‌బాబు, జక్కుల నాగేశ్వర రావు,. నాగ సైదులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీసంతోషిమాత బ్రహ్మోత్సవం



ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ : జిల్లా కేంద్రం లోని శ్రీసంతోషిమాత దేవాలయం ప్రతిష్ఠించి 31 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధ వారం దేవాలయంలో బ్రహ్మోత్సం వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవాలయ ప్రధాన అర్చ కులు ఇరువంటి శివరామకృష్ణ శర్మ, పరిమి శివ రామ జగన్నాథశర్మ, అశోక్ మిత్రాలు శ్రీసంతోషి మాత, శ్రీసత్యసాంబ శివుడు, శ్రీలక్ష్మి గణపతి, క్షేత్ర పాలక ఆంజనేయస్వామి, సంతాన నాగదేవత, మానస దేవి మూర్తులకు ప్రత్యేక అభిషేకాలు, అర్చ నలు అలంకరణలు నిర్వహించారు. పెద్దఎత్తున పాల్గొన్న మహిళలతో సామూహికంగా కుంకుమా ర్చన పుష్పార్చన, గాజులపూజ, పసుపు కొమ్ముల పూజలు నిర్వహించారు. అనంతరం రుద్ర, లలిత, గణపతి హోమాన్ని నిర్వహించి మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. బ్రహ్మోత్స వాలను పురస్కరించుకొని శ్రీసంతోషిమాత అమ్మవా రికి త్రిభువన మహాసామ్రాజ్య పట్టాభిషేకం నిర్వ హించి భక్తులందరికి అన్నప్రసాద వితరణ నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో దేవాలయ గౌరవ అధ్య క్షులు నూక వెంకటేశం గుప్తా, అధ్యక్షులు బ్రాహ్మండ్ల పల్లి మురళీధర్, కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపా ధ్యక్షులు పబ్బా ప్రకాశరావు, సోమ శ్రీశైలం, దేవర శెట్టి సోమయ్య, మహంకాళి ఉపేందర్, నూక ముత్యాలమ్మ పాల్గొన్నారు.



## నట్టె సైదయ్యకు పరామర్శ

ప్రజాపక్షం/గరిడేపల్లి: రోడ్డు ప్రమాదంలో గాయపడిన నట్టె సైద య్యను బుధవారం బిఆర్ఎస్ హుజూర్‌నగర్ నియోజకవర్గ సమన్వ యకర్త ఒంటెద్దు నర్సింహారెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల బిఆర్ఎస్ పార్టీ సమావేశం ముగిం చుకుని హుజూర్‌నగర్‌నుండి ఇంటికి తిరిగి వస్తున్న సమయంలో రాయినిగూడెం సమీపంలో బానుచందర్ రైస్‌మిల్లుకు సంబంధిం చిన రేకులు కాళ్లపై పడటంతో సైదయ్యకు రెండు కాళ్లు విరిగాయి. ఈ సందర్భంగా నర్సింహారెడ్డి మాట్లాడుతూ నట్టె సైదయ్యకు బిఆర్ ఎస్ పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. పార్టీ తరుపున అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి, జక్కుల నాగే శ్వరరావు, దొండపాటి అప్పిరెడ్డి, చెన్నబోయిన సైదులు, పిచ్చిరెడ్డి, గుర్రం మర్కేండేయ, భరత్ సుందర్ పాల్గొన్నారు.

## సేంద్రియ వ్యవసాయంతో నేలసారం



ప్రజాపక్షం/గరిడేపల్లి: సేంద్రియ వ్యవసాయం ద్వారా నేలసారం పెరుగుతుందని కెవికె గడ్డిపల్లి శాస్త్రవేత్త కిరణ్ తెలిపారు. బుధ వారం మండల పరిధిలోని కల్వపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఖేత్ బచావో అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆయన పాల్గొని మాట్లాడారు. భూసారాన్ని కాపాడటానికి, రసా యన ఎరువుల వాకడాన్ని తగ్గించి సహజ వ్యవసాయాన్ని చేయా లన్నారు. భూసార పరీక్షకు మట్టి నమూనా సేకరించే విధానంపై అవగాహన కల్పించారు. అధికంగా రసాయన ఎరువులు వాడటం వల్ల భూసారం తగ్గిపోతుంది. వీటి వాడకాన్ని తగ్గించి సేంద్రియ సహజ వ్యవసాయ పద్ధతులను అవలంభించేలా రైతులకు అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధి కారి ప్రీతమ్‌కుమార్, సర్పంచ్ వెంకన్న, పంచాయతీ కార్యదర్శి ఇంద్ర, రైతులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు సువర్ణ అధ్యాయం



ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి :ఇందిరమ్మ ఇల్లు ప్రజా సంక్షే మంలో సువర్ణ అధ్యాయమని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ఇంది రమ్మ ఇళ్ల పథకంతో అటు భవన నిర్మాణ కార్మిక రంగంలో పని చేసే కార్మికులకు చేతినిండా పని దొరకడమే కాక పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని మున్సిపల్ చైర్మన్ తడక వెంకటే శ్వర్లు పునరుద్ఘాటించారు. బుధవారం ఆయన పురపాలక కేంద్రం లోని 8వ వార్డులో నూకల శ్రీశైలం సుజాత ఇందిరమ్మ ఇల్లు ప్రారంభం చేశారు. వార్డు కౌన్సిలర్ దేవరాయ కుమార్, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ సుభాష్, కో ఆప్షన్ నెంబర్ మద్ది మధుసూదన్ రెడ్డి ఉన్నారు.

## బహిరంగ సభను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : భువనగిరిలో ఈ నెల 26న జూనియర్ కళాశాల మైదానంలో జరగనున్న తెలంగాణ రాజ్యాధి కార పార్టీ బహిరంగ సభ ను విజయవంతం చేయాలని టిఆర్‌పి రాష్ట్ర వర్కింగ్ పార్టీ అధ్యక్షులు నీరు గౌడ్, రాష్ట్ర నాయకులు పిట్టల శంకర్ పిలుపు నిచ్చారు. బుధవారం మండల కేంద్రంలో సన్నాహక సమావేశంలో బిసి సంక్షేమం, రిజర్వేషన్ల పై తీన్మార్ మల్లన్న పోరాటానికి బిసి ప్రతినిధులు మద్దతు తెలిపి సభను సక్సెస్ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్పి మల్కాజిగిరి అధ్య క్షులు శాలిని ఉపాధ్యాయులు సౌభాగ్య, కార్యదర్శి వనజ ప్రధాన కార్యదర్శి కోట్ల వాసు అంజన్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.



## విద్యార్థులకు సన్మానం

ప్రజాపక్షం/రామన్నపేట : రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతిలో ప్రథమ ద్వితీయ తృతీయ , ఉత్తీర్ణులైన విద్యార్థులందరికీ ప్రతిభా పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సిహెచ్ రాజన్ బాబు మాట్లాడుతూ కార్పోరేట్ స్కూళ్లకు దీటుగా గ్రామాలలోగల ప్రభుత్వ పాఠశాలలో ఉత్తీర్ణత శాతం పెరిగి, విద్యార్థులు మంచి నైపుణ్యం సాధిస్తున్నారన్నారు. బెస్ట్ సేవా సొసైటీ ఉపాధ్యక్షులు మిర్యాల రామకృష్ణ సహకారంతో విద్యార్థులకు ప్రోత్సాహకంగా అభినందన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.ఉపేందర్, ఆర్గనైజర్ వేముల సైదులు, ఉపాధ్యాయులు భద్రయ్య, శ్రీనివాసరావు, శేఖర్ రెడ్డి, రమేష్, జ్యోతి, విద్యారాణి పాల్గొన్నారు.

## కొత్త తహసీల్దార్‌గా టి. సత్యనారాయణ

ప్రజాపక్షం/చందంపేట; నల్లొండ జిల్లా చందంపేట మండల నూతన తహశీల్దార్‌గా టి. సత్యనారాయణ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. మేడ్చల్ జిల్లా షామీర్‌పేట నుండి మండలానికి బదిలీ పై వచ్చారు. ఈసందర్భంగా మండల రెవెన్యూ అధికారులు నూతన తహశీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన టి. సత్యనారాయణను శాలువాలతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## 'ఆర్'ను సమన్వయంతో నిర్వహించాలి

ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను సమన్వయంతో అధికారులు, ప్రజా ప్రతినిధులు నిర్వహించాలని తహశీల్దార్ నరేందర్ బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో బిఎల్ఓ, బిఎల్ఏలకు నిర్వహించిన అవగాహన సదస్సులో పేర్కొన్నారు. ఈసందర్భంగా తహశీల్దార్ నరేందర్ మాట్లాడుతూ బిఎల్ఓలు ఇంటింటికి వెళ్ళి ఓటరు జాబితా సవరణను ప్రజలకు పూర్తి అవగాహన కల్పించి, ఫారాలు అందజేసి కార్యక్రమాన్ని నిర్వహించాలని సూచించారు. బిఎల్ఓలకు ప్రజా ప్రతినిధులు సహకరించి సర్ ను పూర్తిగా పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఎలక్షన్ డిటి ప్రశాంత్, ఆర్ఐ ఒర్సు శ్రీనివాస్, ఆంజనేయులు, మాస్టర్ ట్రైనర్లు కట్టబోయిన శ్రీనివాస్, బిఎల్ఓ, బిఎల్ఏలు, వివిధ పార్టీల ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీకంఠమహేశ్వర స్వామి గుడి నిర్మాణ శంకుస్థాపన



ప్రజాపక్షం/కోదాడ రూరల్ : మండలంలోని పాతగుడిబండ గ్రామంలో శ్రీకంఠమహేశ్వర స్వామి గుడి నిర్మాణ శంకుస్థాపన బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విగ్రహ దాత నాగోని నీరజ శంకర్ గౌడ్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గౌడ్ కులస్తులు ప్రతి గ్రామంలో శ్రీకంఠమహేశ్వర స్వామి గుడి నిర్మాణం చేసిన పక్షంలో గౌడ కులస్తులకు కావల్సిన ఆర్థిక సాయం, కంఠమహేశ్వర స్వామి విగ్రహాలు నేటికి 261 విగ్రహాలను దాతగా ముందుకు వచ్చానని తెలిపారు. ప్రతి గ్రామంలో గౌడ కులస్తులు ఐకమత్యంతో తారతమ్యాలు లేకుండా, ఆర్థిక సమస్యలు లేకుండా గౌడ కులస్తుడు ఒకటేనని ఒక దారిపై నడిచినప్పుడు ఇలాంటి గుడి నిర్మాణాలు దొరుకుతాయని వారికి తప్పకుండా విగ్రహ దాతగా ఏ సమయంలో వచ్చినా తాను సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. అనంతరం ఆయనకు గౌడ సంఘం పెద్ద కుక్కడపు బుచ్చిగౌడ్ ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ మందుల నాగయ్య, రిటైర్డ్ ఎస్ఐ పుల్ వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ ఎరగని రవణమ్మ లక్ష్మ య్య, ఎరగాని రామయ్య గౌడ్, గులుబండ, పాత గుడిబండ గౌడ కులస్తుల సంఘం అధ్యక్షులు రామయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## గంజాయి,డ్రగ్స్ నిర్మూలనకు అవగాహనే మార్గం



ప్రజాపక్షం/నకిరేకల్ : మాదకద్రవ్యాల నిర్మూలనకు అవగాహనే ప్రధాన ఆయుధమని, యువత గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని నకిరేకల్ పట్టణ సిఐ హరిబాబు సూచించారు.నిషా ముక్త్ భారత్ దివస్ సందర్భంగా బుధవారం నకిరేకల్ ఇందిరాగాంధీ సెంటర్‌లో పోలీసు, ఎక్సైజ్ శాఖల ఆధ్వర్యంలో విద్యార్థులతో అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈసందర్భంగా సిఐ హరిబాబు మాట్లాడుతూ మాదకద్రవ్యాల వినియోగం విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీస్తుందని అన్నారు. గంజాయి,డ్రగ్స్ వల్ల ఆరోగ్య,సామాజిక,ఆర్థిక సమస్యలు తలెత్తుతాయని పేర్కొన్నారు. వాటి నివారణకు విద్యార్థులతో పాటు తల్లిదండ్రులు,ఉపాధ్యాయులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. అలాగే ఆన్‌లైన్ మోసాలు,హానికర యాప్‌ల పట్ల కూడా జాగ్రత్తగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో డ్రగ్స్, గంజాయిని అరికట్టేందుకు, వాటిని దరి చేరనీయమని ప్రతిజ్ఞ చేయించారు.ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి మేక నాగయ్య,ఎస్ఐ గడగోజు కృష్ణమాచారి,ఎక్సైజ్ సీఐ మల్లయ్య,పోలీసు, ఎక్సైజ్ సిబ్బంది, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## దేశానికి భవిష్యత్తు విద్యార్థులే : శానంపూడి సైదిరెడ్డి



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: ఆర్‌కే ఎస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థులకు ఉచితంగా నోట్ బుక్‌లు,పెన్నులు,పెన్సిళ్లు అందజేయడం అభినందనీయమని ఈ అవకాశాన్ని విద్యార్థులు సంయోగం చేసుకోవాలని హుజూర్ నగర్ మాజీ ఎమ్మెల్యే శానంపూడి సైదిరెడ్డి అన్నారు.భారత ప్రధాని మోడీ ప్రధానమంత్రి బాధ్యతలు చేపట్టి 12 సంవత్సరాలు ముగిసిన సందర్భంగా బుధవారం పట్టణంలోని ప్రతి ఫౌండేషన్ కళాశాల ఉన్న ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థి విద్యార్థులకు ఆర్ కె ఎస్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలు పెన్నులు పెన్సిలను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు దాతలు అందించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను ఎదగాలని ఆకాంక్షించారు. ఆర్కేఎస్ ఫౌండేషన్ చైర్మన్ పిల్లి రామరాజు యాదవ్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా నిరుపేద విద్యార్థులకు గత కొన్ని సంవత్సరాలుగా సేవలు అందిస్తున్నానని అందులో భాగంగానే ఈరోజు విద్యార్థులకు పెన్నులు పుస్తకాలు పెన్సిల్ అందజేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు పిల్లి కృష్ణంరాజు, నవ్య శ్రీ రాఖీ, బిజెపి నాయకులు బండార్ ప్రసాద్ పోతుపాక సాంబయ్య, యూసుఫ్ ఉన్నారు.

## టిప్పర్ ఢీకొని సోమయ్య మృతి



ప్రజాపక్షం/నిడమనూరు: మండల పరిధి ముకుందాపురం వద్ద కోట మైసమ్మ ఆర్చి సమీపంలో మోటార్ సైకిల్ ను టిప్పర్ ఢీకొన్న ఘటనలో సిపిఎం నాయకుడు నల్లబోతు సోమయ్య మృతి చెందారు,నిడమనూరు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి రేగలగడ్డ గ్రామానికి చెందిన నల్లబోతు సోమ(50) నిడమనూరు నుండి స్వగ్రామం రేగులగడ్డకు మోటార్ సైకిల్ పై వెళ్తూ ముకుందాపురం వద్ద కోట మైసమ్మ ఆర్చి సమీపంలో స్వగ్రామం రేగుల గడ్డ వైపు మలుపు తిరుగుతుండగా మిర్యాలగూడ నుండి నిడమనూరు వైపు వెళ్తున్న టిప్పర్ డ్రైవర్ దేశ గాని నవీన్ వాహనాన్ని అజాగ్రత్తతో అతివేగంతో నడుపుతూ మోటార్ సైకిల్ ను ఢీకొట్టడం జరిగింది.ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన సోమయను మిర్యాలగూడ ప్రభుత్వ ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు, నల్లబోతు సోమయ్య స్వగ్రామం త్రిపురారం మండలం కంపాసాగర్ కాగా వివాహ అనంతరం అత్తవారి గ్రామం రేగుల గడ్డలో కాపురం ఉంటున్నారు ఆయన సిపిఎం గ్రామ కమిటీ కార్యదర్శిగా మండల కమిటీ సభ్యుడిగా పనిచేస్తున్నారు, ఆయనకు భార్య, కుమార్తె ఉన్నారు, సోమయ్య సోదరుడు కంప సాగర్ గ్రామానికి చెందిన నల్లబోతు కృష్ణయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.మిర్యాలగూడ ఏరియా హాస్పిటల్ వద్ద సోమయ్య మృతయానికి కెవిపిఎస్ జిల్లా అధ్యక్షుడు కొండేటి శ్రీను,సిపిఎం మండల కార్యదర్శి కందుకూరి కోటేష్ శ్రద్ధాంజలి ఘటించారు.

## సిబ్బంది కొరత

ప్రజాపక్షం/రామన్నపేట : యాదాద్రి భువనగిరి జిల్లా, రామన్నపేట మండలంలో వ్యవసాయ శాఖలో సిబ్బంది కొరత తీవ్రంగా ఉండటంతో రైతులకు అవసరమైన సేవలు సకాలంలో అందడం లేదు. మండలంలో 40,000 ఎకరాలలో వరి తదితర పంటలు సాగు అవుతున్నాయి. కానీ నలుగురే ఏఇఓలు ఉన్నారు. ఒక్కొక్కరికి పదివేల ఎకరాలకు సంబంధించిన సాగు, దిగుబడి, వ్యవసాయ సూచనలు, సలహాలు చూస్తున్నారు. కానీ ఒక్కో ఏఇఓకు ఉండవలసింది ఐదు వేలు ఎకరాలు మాత్రమే ఉండాలి. దీని ప్రకారం 8 ఏఇఓలు ఉండాలి. గ్రామ స్థాయిలో వ్యవసాయ అధికారులు తగిన సంఖ్యలో లేకపోవడం వల్ల రైతులకు పంటల నిర్వహణ, సాంకేతిక సలహాలు, ప్రభుత్వ పథకాలపై సరైన మార్గదర్శకత్వం అందడం కష్టమవుతోంది. ముఖ్యంగా పంటల సమస్యలు, తెగుళ్ల నివారణ, నష్టాల అంచనా వంటి అంశాల్లో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుల సంక్షేమం దృష్ట్యా సరిపడా సిబ్బందిని వెంటనే భర్తీ చేసి వ్యవసాయ శాఖను బలోపేతం చేయాలని రైతులు కోరుతున్నారు.

## భక్తి భావాన్ని కలిగి ఉండాలి



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి; ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని కలిగి ఉండాలని కొండమల్లేపల్లి మండల మాజీ ఎంపిపి దూదిపాల రేఖ శ్రీధర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో గాయత్రి పరివార్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఐదు కుండముల గాయత్రి మహాయజ్ఞంలో వారు పాల్గొన్నారు. గాయత్రి పరివార్ విజమూరి చంద్రమౌళి మాట్లాడుతూ గాయత్రి మాత జయంతి సందర్భంగా ఈ మహాయజ్ఞాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు వ్యక్తిగత సంపాదనతో పాటు సామాజిక సేవా, భక్తి శ్రద్ధలను కలిగి ఉండాలని అన్నారు. అనంతరం మాజీ ఎంపిపి, సర్పంచ్‌లను గాయత్రి పరివార్ శాలువాలతో ఘనంగా సన్మానించారు. భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పసునూరి యుగేందర్‌రెడ్డి, ఏరుకొండ రాము, దాచేపల్లి వెంకటేశ్వర్లు, నూతనగంటి జగన్, మారం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ఎరువుల ధరలు తగ్గించాలి



ప్రజాపక్షం/నాంపల్లి : పెరిగిన ఎరువుల ధరలను వెంటనే తగ్గించాలని తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి నేతాళ్ల రాజు యాదవ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రైతు సంఘం జాతీయ కమిటీ పిలుపు మేరకు బుధవారం నాంపల్లి మండల కేంద్రంలో తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.అనంతరం డిప్యూటీ తహసీల్దార్ దోటి వెంకన్నకు వినతి పత్రం అందజేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పెరిగిన ఎరువుల ధరలను తగ్గించడంతో పాటు యూరియా యాప్‌ను ఎత్తివేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి సుదనబోయిన రమేష్, గొడ్డేటి సత్తయ్య, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## జులై 22న ఎన్‌జి కళాశాల స్నాతకోత్సవం

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్: నాగార్జున ప్రభుత్వ కళాశాల స్నాతకోత్సవం, బంగారు పతకాల ప్రదాన కార్యక్రమం జూలై 22న జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాల ఉపేందర్ తెలిపారు.2025/26 విద్యా సంవత్సరంలో డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులు,2024/25 విద్యా సంవత్సరంలో పీజీ పూర్తి చేసిన విద్యార్థులు ఈస్నాతకోత్సవానికి హాజరయ్యేందుకు అర్హులని ఆయన పేర్కొన్నారు.అర్హులైన విద్యార్థులు స్వయంగా కళాశాల పనివేళల్లో కళాశాలకు వచ్చి నిర్ణీత ఫీజు చెల్లించి స్నాతకోత్సవానికి దరఖాస్తు చేసుకోవాలని పరీక్షల నియంత్రణాధికారిడాక్టర్ డి.మునిస్వామి తెలిపారు. స్నాతకోత్సవానికి అర్హులైన విద్యార్థుల జాబితా, ఇతర పూర్తి వివరాలు కళాశాల అధికారిక వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు.అర్హులైన విద్యార్థులంతా నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకుని స్నాతకోత్సవ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

## శాలిగౌరారం సిఐగా రాజశేఖర్



ప్రజాపక్షం/నకిరేకల్ : శాలిగౌరారం సిఐగా పి.రాజశేఖర్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు.ఆయన గతంలో హైదరాబాద్‌లోని ఐజీ కార్యాలయంలో విధు లు నిర్వహించగా,బదిలీపై ఇక్కడికి వచ్చారు. నకిరేకల్ పట్టణ సీఐగా కూడా పనిచేశారు. శాంతిభద్రతల పరిరక్షణకు ప్రాధాన్యమిస్తూ ప్రజలకు మెరుగైన పోలీసు సేవలు అందించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా పలువురు ప్రజా ప్రతినిధులు,అధికారులు,పోలీసు సిబ్బంది ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

## ఎంపిడిఓగా నర్రా వేజన బాధ్యతల స్వీకరణ



ప్రజాపక్షం/డిండి; గుండ్లపల్లి(డిండి) మండల నూతన ఎంపిడివోగా బుధవారం మండల పరిషత్ కార్యాలయంలో నర్రా వేజన బాధ్యతలు స్వీకరించారు. నారాయణపూర్ మండలంలో విధులు నిర్వహించిన ఆయన ఎంపిడివోగా పదొన్నతి పొంది గుండ్లపల్లి మండల ఎంపిడివోగా బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఎంపిడివోగా విధులు నిర్వహిస్తున్న వెంకన్న కార్యాలయ సిబ్బందితో స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మీర్జా జహీర్‌బేగ్, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశం



ప్రజాపక్షం/దేవరకొండ; దేవరకొండ మండలంలోని కట్టకొమ్ముతండాలో బుధవారం హీర, రూపావత్ శారద‌ల నూతన ఇందిరమ్మ ఇండ్ల గృహాలను సర్పంచ్ నేనావత్ జ్యోతి పాండునాయక్ ప్రారంభించారు. ఈసందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఇందిరమ్మ పాలనలో పేదోడి సొంతింటి కల సాకారం అయిందని అన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ లక్ష్మీ గోవింద్, శివయ్య, వార్డు సభ్యులు సాగర్, గ్రామస్తులు భాస్కర్, అంతిరామ్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.

## బొడ్రాయి ప్రతిష్ఠాపన

ప్రజాపక్షం/చందంపేట; నల్గొండ జిల్లా చందంపేట మండలం తేల్దేవరపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్టా మహోత్సవ కార్యక్రమం సందర్భంగా బుధవారం బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎంఎల్‌ఏ రమావత్ రవీంద్రకుమార్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు భక్తి భావాన్ని పెంపొందించుకోవాలని దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని ఆయన అన్నారు. అనంతరం గ్రామస్తులు రవీంద్రకుమార్‌ను సన్మానించారు. ఈకార్యక్రమంలో మాజీ ఎంపిపి సర్వయ్య, శంకర్‌నాయక్, ఉప సర్పంచ్ గణేష్, గోవర్ధన్, బాలు, లోహిత్‌రెడ్డి, జగన్ పాల్గొన్నారు.



## టెక్నాలజీతో కూడిన విద్యను అందించాలి

**ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే వేముల వీరేశం**

ప్రజాపక్షం/నకిరేకల్ : మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు టెక్నాలజీతో కూడిన విద్యను అందించి,ప్రపంచ దేశాలతో పోటీ పడేలా తీర్చిదిద్దాలని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. నకిరేకల్ పట్టణంలోని డాక్టర్స్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వశీకర్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్‌ను బుధవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపల్, కరస్పాండెంట్ మాద నాగాంజలి శివ నాగరాజు గౌడ్ ఎమ్మెల్యేను సన్మానించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి తరగతి గదులను పరిశీలించిన వీరేశం, విద్యార్థులతో ముచ్చటించారు.నేటి విద్యార్థులే రేపటి భారత భవిష్యత్తు పౌరులని, ఏఐ సహా సాంకేతిక పరిజ్ఞానం వేగంగా అభివృద్ధి చెందుతున్న నేపథ్యంలో విద్యాబోధన కూడా కాలానుగుణంగా ఉండాలని ఆయన సూచించారు. విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాల పెంపుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో



మాజీ మున్సిపల్ చైర్మన్ చెవుగొని రజిత శ్రీనివాస్ గౌడ్, మాజీ వైస్ చైర్మన్ మురారి శెట్టి ఉమారాణి కృష్ణమూర్తి, కల్లుగీత కార్పొరేషన్ మాజీ చైర్మన్ కటికం సత్తయ్య గౌడ్, 327 యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి సమ్మిరెడ్డి,కాంగ్రెస్ రాష్ట్ర మహిళా నాయకురాలు గాజుల సుకన్య శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు పన్నాల శ్రీనివాస్ రెడ్డి, యాసారపు వెంకన్న,పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విద్యను వ్యాపారంగా మారుస్తున్న ప్రైవేట్ పాఠశాలలు



ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : పుస్తకాలు, డైరీ, యూనిఫామ్‌ను ప్రభుత్వ అనుమతి లేకుండా విక్రయిస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని కోరుతూ ఏఐఎస్ఎఫ్ నాయకులు మంగళవారం నల్లగొండ నగర కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ముదిగొండ మురళీకృష్ణ మాట్లాడుతూ నల్లగొండ పట్టణంలో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు చాలా తెలివిగా రూముల్లో అనుమతి లేకుండా పుస్తకాలు, యూనిఫామ్‌లు అమ్ముతున్నాయని ఆరోపించారు. విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఇష్టం వచ్చిన ధరలకు పుస్తకాలు, డైరీ, యూనిఫామ్ విక్రయిస్తూ విద్యార్థులను దోచుకుంటున్నారని, ఈ దోపిడీని వెంటనే అరికట్టాలని డిమాండ్ చేశారు. లేకుంటే ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, నగర కమిటీ సభ్యులు అరవింద్,శ్రీకాంత్ పాల్గొన్నారు.

## మూడు లక్షల రూపాయల డిపాజిట్

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : మాదా ఎడవల్లి గ్రామానికి చెందిన కీర్తిశేషులు వేమిరెడ్డి శంకర్ రెడ్డి దినకర్మ రోజు తండ్రి వేమిరెడ్డి జనార్దన్ రెడ్డి మృతి చెందడంతో ఆకుటుంబం తీరని విషాదంలో మునిగిపోయింది. తండ్రి,తాతను కోల్పోయి ఇద్దరు చిన్నారులు అనాథలయ్యారు. చిన్నారుల భవిష్యత్తు కోసం గ్రామ ప్రజలు సేకరించిన మూడు లక్షల రూపాయల విరాళాన్ని ఐడిబిఐ బ్యాంకులో స్థిర డిపాజిట్ చేశారు.ఆదివారం రైతు వేదికలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థిర డిపాజిట్ రసీదును చిన్నారుల నాయనమ్మ వేమిరెడ్డి జయమ్మకు సర్పంచ్ పైళ్ల శ్రీనివాస్ రెడ్డి అందజేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ కష్టకాలంలో కులమతాలకు అతీతంగా స్పందించి చిన్నారులకు అండగా నిలిచిన గ్రామస్తులందరికీ ధన్యవాదాలు. సేవాగుణంలో మాదా ఎడవల్లి ఎప్పుడూ ముందుంటుంది. పిల్లల



చదువులకు దాతలు మరింత సాయం చేయాలి అని పిలుపునిచ్చారు. చిన్నారుల తల్లి, కుటుంబ సభ్యులు గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలోనూ పలు సేవా కార్యక్రమాలు చేపట్టి ఆదర్శంగా నిలిచిన ఎడవల్లి గ్రామస్తులు మరోసారి తమ ఐకమత్యాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సామ నరేందర్ రెడ్డి,అంథోజు అమరేందర్ చారి,కందకట్ల నరేందర్ రెడ్డి,గుర్రం సత్యం సోమిరెడ్డి,వేమిరెడ్డి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్మశాన వాటిక మార్గంలో కల్వర్టుల నిర్మాణం స్థలాలను పరిశీలన

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : పట్టణంలో స్మశాన వాటికకు వెళ్లే మార్గంలో నిర్మించనున్న కల్వర్టుల స్థలాలను మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్ గురువారం పరిశీలించారు. పుర ప్రముఖులు, కాంట్రాక్టర్‌తో కలిసి ఆయన క్షేత్రస్థాయిలో పర్యటించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ వర్షాకాలంలో ప్రజలు స్మశాన వాటికకు వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారని, కల్వర్టుల నిర్మాణంతో రాకపోకలు సౌకర్యవంతంగా ఉంటాయని అన్నారు. నాణ్యతలో రాజీపడకుండా త్వరితగతిన పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అభివృద్ధి పనులపై చర్చించి, అవసరమైన సలహాలు, సూచనలు అందించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పాశం



శ్రీనివాస రెడ్డి,మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, వేముల నరసింహ, పుల్లెంల శ్రీనివాస్,కొప్పు రాము ,బందారు రాంబాబు, పుల్లెంల వెంకట్, కాంట్రాక్టర్ తిరుగుడు రవి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ వైరు తగిలి పాడి గేదె మృతి



ప్రజాపక్షం/తిరుమలగిరి (సాగర్) : మండల పరిధిలోని పెద్దబావి తండ రోడ్డు వైపు ఉన్న ఎన్ఎస్‌పి కాలువ ప్రక్కన బుధవారం తెల్లవారు జామున విషాద ఘటన చోటుచేసుకుంది. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు సంబంధించిన వైరు తగిలి ఓ పాడి గేదె మృతి చెందింది. ఈ ఘటనతో బాధిత మహిళా రైతు కన్నీరుమున్నీరుగా విలపించింది.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం తిరుమలగిరి గ్రామానికి చెందిన పిట్టల చంద్రమ్మ కు చెందిన పాడి గేదె ప్రతి రోజులాగే మేత కోసం సమీపంలోని పొలాల్లోకి వెళ్లింది. తిరిగి వస్తున్న సమయంలోఎన్ఎస్‌పి కాలువ ప్రక్కన ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ప్రమాదవశాత్తు విద్యుత్ వైరు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందింది.ఈ ఘటనను గమనించిన స్థానికులు వెంటనే మహిళా రైతుకు సమాచారం అందించారు. ఘటనా స్థలికి చేరుకున్న పిట్టల చంద్రమ్మ తన జీవనాధారమైన పాడి గేదె మృతి చెందడంతో తీవ్ర ఆవేదనకు గురై బోరున విలపించింది.గేదె మృతి కారణంగా తనకు సుమారు 90,000 రూపాయలు ఆర్థిక నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేసింది. ప్రభుత్వపరంగా తక్షణమే నష్టపరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆమె వేడుకున్నారు.

## ఉద్యోగం బాధ్యతగా చేయడం అందరికి ఆదర్శనీయం



ప్రజాపక్షం/చివ్వెంల : ఉద్యోగం బాధ్యతగా చేయడం అందరికి ఆదర్శనీయమని ఎంపిడిఓ సంతోష్ కుమార్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో నిర్వహించిన జూనియర్ అసిస్టెంట్ సరస్వతి ఉద్యోగ విరమణ, పంచాయితీ కార్యదర్శులుగా ఉద్యోగ బదిలీలో భాగంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమన్నారు. పదవీ విరమణ పొందిన సరస్వతి తన శేష జీవితాన్ని ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. అనంతరం పదవీ విరమణ పొందిన సరస్వతి, బదిలీపై వెళ్తున్న పంచాయితీ కార్యదర్శులు మధు, సంతోష్, అశోక్‌లకు పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆత్మకూర్(ఎస్) ఎంపిడిఓ హాసీం, రిటైర్డ్ ఎంపిడిఓ లక్ష్మీ, పిఆర్ఏఇఇ రాహుల్, ఏఓ వెంకటేశ్వర్లు, సీనియర్ అసిస్టెంట్ శ్రీధర్, ఏపిఓ నాగయ్య, కార్యాలయ సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## ఓటరు జాబితా సర్ కార్యక్రమాన్ని సద్వినియోగం

ప్రజాపక్షం/నార్కట్‌పల్లి : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్2026 చేపట్టనున్నట్లు తహసీల్దార్ ఎల్. వెంకటేశ్వరరావు తెలిపారు.బుధవారం మండల రైతు వేదికలో బీఎల్ఓలు,బీఎల్ఏలకు ప్రత్యేక శిక్షకుడు వెంకటరమణ ఆధ్వర్యంలో శిక్షణ తరగతులు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన తహసీల్దార్ మాట్లాడుతూ జూన్ 25 నుంచి జూలై 24 వరకు బూత్ లెవల్ ఆఫీసర్లు ఇంటింటికీ వెళ్లి ఎన్యుమరేషన్ నిర్వహిస్తారని చెప్పారు.18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని, చిరునామా మార్పు,తప్పుల సవరణ,తొలగింపులకు ఇదే సరైన అవకాశమని సూచించారు.అనంతరం అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశమై సర్ ప్రక్రియపై వివరించారు.పారదర్శకంగా, పక్షపాతం లేకుండా ఓటరు జాబితా రూపొందించేందుకు పార్టీలు, ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఓలు,బీఎల్ఏలు,సూపర్‌వైజర్లు,అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు,స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల భద్రతే లక్ష్యం : కలెక్టర్

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** ప్రజల భద్రతే లక్ష్యంగా సూర్యాపేటలో అత్యాధునిక ట్రాఫిక్ సిగ్నల్స్, సిసిటివి వ్యవస్థ ప్రారంభించినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్ చౌరస్తా, ఖమ్మం క్రాస్ రోడ్డు కూడళ్లల్లో అత్యాధునిక ట్రాఫిక్ సిగ్నల్స్ వ్యవస్థతో పాటు కీలకమైన 9 కూడళ్లలో 20 ఆటోమెటిక్ సిసి టివి కెమెరాలను ఏర్పాటు చేశారు. ఖమ్మం క్రాస్ రోడ్డు వద్ద నిర్వహించిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ఎస్‌పి కె. నరసింహ, మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాదితో కలిసి ఆయన ప్రారంభించి మాట్లాడారు. పెరుగుతున్న వాహనాల రద్దీకి అనుగుణంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా శాస్త్రీయ విధానంలో ట్రాఫిక్ సిగ్నలింగ్ వ్యవస్థను రూపొందించామని తెలిపారు. కూడళ్ల వద్ద ఏర్పాటు చేసిన సిసి టివిలు ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ గుర్తింపు సామర్థ్యంతో పనిచేస్తాయని, ట్రాఫిక్ ఉల్లంఘనలను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందని వివరించారు. సిగ్నల్ జంపింగ్, రాంగ్‌రూట్ డ్రైవింగ్, సెల్ ఫోన్ ఉపయోగిస్తూ డ్రైవింగ్ వంటి ఉల్లంఘనలను సులభంగా గుర్తించవచ్చన్నారు. కమాండ్ కంట్రోల్ ద్వారా పర్యవేక్షణ జరుగుతుందని తెలిపారు. జిల్లా ఎస్‌పి కె. నరసింహతో మాట్లాడుతూ ప్రజల అవసరాలు, ప్రజాభద్రత దృష్ట్యా మొదటి విడతలో బస్టాండ్



జంక్షన్, ఖమ్మం క్రాస్‌రోడ్డు వద్ద ఈ వ్యవస్థను ప్రారంభించామని చెప్పారు. ముఖ్యమైన 9 కూడళ్లలో ఏర్పాటు చేసిన 20 సిసిటివిలు ట్రాఫిక్ ఉల్లంఘనలను ఆటోమేటిక్‌గా గుర్తించి ఈచాలానా విధించేలా పనిచేస్తాయని తెలిపారు. హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, రాష్‌డ్రైవింగ్, రాంగ రూట్ వంటి ఉల్లంఘనలపై నేరుగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కెమెరాలు ట్రాఫిక్ నియంత్రణతోపాటు దొంగతనాలు, రౌడీషీటర్ల కదలికలు, ఇతర అసాంఘీక కార్యకలాపాల నియంత్రణకు కూడా ఉపయోగపడుతాయన్నారు. మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడుతూ ఆధునిక పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రజలకు మరింత సురక్షితమైన, సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు మున్సిపాలిటి కట్టుబడి ఉందన్నారు. ట్రాఫిక్ నిర్వహణలో ప్రజలు కూడా భాగస్వామ్యం కావాలని, నిబంధనలు పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌పి ప్రసన్న కుమార్, వైస్ చైర్మన్ షఫీఉల్లా, కౌన్సిలర్ శ్రీవిద్యజ్యోతి కరుణాకర్, సిఐ వెంకటయ్య, మున్సిపల్ కమీషనర్ హన్మంతరెడ్డి, ట్రాఫిక్ ఎస్ఐ సాయిరాం, మున్సిపల్, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# బాలల రక్షణకు అన్ని శాఖలు సమన్వయంతో కృషి

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** మహిళలు, బాలల భద్రత, రక్షణకు అన్ని ప్రభుత్వ సంక్షేమ శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేయాలని జిల్లా ఎస్‌పి కె. నరసింహ అన్నారు. బుధవారం జిల్లా పోలీస్ భరోసా టీమ్ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లాలోని పోలీస్ అధికారులు, శిశు సంక్షేమ శాఖ, మహిళా సంక్షేమ శాఖ, జిల్లా చైల్డ్‌లైన్, చైల్డ్‌వెల్ఫేర్ కమిటి అధికారులతో ఉన్నత స్థాయి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా, బాల బాధితుల పట్ల అధికారులు మానవతా దృక్పదంతో వ్యవహరించాలన్నారు. మహిళలు, బాలలపై దాడులు, వేధింపులు, లైంగిక దాడుల వంటి ఫిర్యాదులు వస్తే తక్షణమే స్పందించి బాధితులకు నైతిక అండగా నిలువాలన్నారు. వారిలో భరోసా, ధైర్యం కల్పించాలని కోరారు. పోలీస్ భరోసా సెంటర్ సిబ్బంది ఎల్లప్పుడూ బాధితుల పక్షాన నిలబడి, అన్ని శాఖలను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని ఆదేశించారు. ఇలాంటి కేసుల ధర్యాప్తులో భాగంగా వాంగ్మూలాలు, సాక్ష్యాలను నమోదు చేయడంలో ఆధునిక శాస్త్ర సాంకేతికతను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కోర్టు అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ బాధితులకు త్వరగా న్యాయం అందేలా చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బాధితులు ఏ పోలీస్ స్టేషన్‌కు వచ్చినా, స్టేషన్ పరిధితో సంబంధం లేకుండా తక్షణమే కేసులు నమోదు చేసి, వారికి తగిన రక్షణ కల్పించాలని పోలీస్ అధికారులను తెలిపినారు. మహిళలు,




బాలల రక్షణలో నిర్లక్ష్యం వహించకుండా, వేధింపులకు పాల్పడే వారిపై కఠిన చట్టాల ప్రకారం చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశారు. మహిళలు బాలల పట్ల వేధింపులు జరిగినట్లయితే డయల్ 100, 112, హెల్ప్‌లైన్ నంబర్ 1098కు సమాచారం ఇవ్వాలని ఫిర్యాదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్‌పి రవీందర్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, జిల్లా వైద్యాధికారి వెంకటరమణ, చైల్డ్ వెల్ఫేర్ కమిటి చైర్మన్ రమణారావు, జిల్లా జువెనల్ ప్రొహిబిషన్ అధికారి, డిసిపిఓ రవి కుమార్, ఇతర అధికారులు చైతన్య, బిక్షం, పోలీస్ భరోసా సెంటర్ మహిళా ఎస్ఐ మౌనిక, ఏఎస్ఐ సైదాబి, చైల్డ్‌కేర్ హెల్ప్ లైన్ అధికారులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అన్ని రాజకీయ పార్టీలు ‘సర్’కు పూర్తి సహకారం

## కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్

**ప్రజాపక్షం/సూర్యాపేట కలెక్టరేట్ :** అన్ని రాజకీయ పార్టీలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) కార్యక్రమం ద్వారా పారదర్శక ఓటరు జాబితాను రూపొందించేందుకు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి తేజస్ నందలాల్ పవార్ కోరారు. బుధవారం సర్‌పై విసి కాన్ఫరెన్స్ హాల్ నందు నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు. ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమంలో భాగంగా ఈనెల 25 నుండి జూలై 24 వరకు బిఎల్‌ఓలు ఇంటింటిని సందర్శిస్తున్నారని, ఇందులో భాగంగా ఓటర్లకు ఎన్యుమరేషన్ ఫామ్స్ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమం సవ్యంగా నిర్వహించేందుకు అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు. ఈ విషయంలో బిఎల్‌ఓలకు బిఎల్‌ఏలు పూర్తి సహకారం అందించాలని చెప్పారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణలో భాగంగా ఈనెల 25 నుండి జూలై 24 వరకు బిఎల్‌ఓల ఇంటింటి సందర్శన ఉంటుందని, జూలై 24న పోలింగ్ కేంద్రాల క్రమబద్ధీకరణ ఉంటాయన్నారు. జూలై 31న ముసాయిదా ఓటరు జాబితా ప్రచురించడం జరుగుతుందని, జూలై 31 నుండి ఆగష్టు 30 వరకు ముసాయిదా ఓటరు జాబితాపై అభ్యంతరాల స్వీకరణ ఉంటుందన్నారు. జూలై 31 నుండి సెప్టెంబర్ 28 వరకు అభ్యంతరాల పరిష్కారం ఉంటుందని, తుది ఓటరు జాబితాను అక్టోబర్ 1న ప్రచురించనున్నట్లు ఆయన వెల్లడించారు. బిఎల్‌ఓలు ఇంటింటి సందర్శన



సందర్భంగా ప్రతి ఓటర్‌కు రెండు ఎన్యూమరేషన్ ఫారాలు ఇవ్వడం జరుగుతుందని, ఒకటి బిఎల్‌ఓ దగ్గర ఉంటుందని, మరొకటి ఓటర్‌కు ఇస్తారని, ఓటర్లు ప్రత్యక్షంగా ఎన్యూమరేషన్ ఫామ్‌లో వివరాలను ఇవ్వలేకపోతే ఓటర్ పోర్టల్ ద్వారా కూడా వివరాలను సమర్పించవచ్చని వెల్లడించారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్లు ఎన్యుమరేషన్ ఫారం తీసుకో లేకపోయినా, లేదా సమర్పించలేకపోయినా పొరపాటున లెక్కించకపోయిన, లేదా జాబితాలోకి రాకపోయినా గుర్తించి వారు జాబితాలో నమోదయ్యేలా సహకరించాలని కోరారు. ఒక వ్యక్తికి రెండు చోట్ల ఓటు హక్కు లేకుండా అలాగే చనిపోయిన వారు శాశ్వతంగా చిరునామా మారినా వారి వంటి వాటిని తీసివేసి పారదర్శకమైన ఓటరు జాబితా రూపొందించడంలో భాగంగానే సర్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అర్హత ఉన్న ప్రతి ఓటరు జాబితాలో ఉండాలని, అదేవిధంగా అనర్హులు జాబితాలోకి రాకూడదని ఆయన వెల్లడించారు. అదనపు కలెక్టర్ బి. హరిసింగ్, డిఆర్‌ఓ ప్రేమ్‌రాజ్, సి సెక్షన్ సూపరింటిండెంట్ రాజేందర్ రెడ్డి, చల్లమల్ల నర్సింహ, చకిలం రాజేశ్వరరావు, ఎం. స్టాలిన్, కోట గోపి, రమేష్ పాల్గొన్నారు.



# గ్రామ అభివృద్ధి, ప్రజల ఆరోగ్యమే లక్ష్యం

**ప్రజాపక్షం/మర్రిగూడ :** గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని సర్పంచ్ లపంగి నర్సింహా ఆధ్వర్యంలో గ్రామంలోని ప్రధాన వీధులు, కాలనీలు, పరిసర ప్రాంతాల్లో స్ప్రేయింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.వర్షాకాలంలో దోమలు,ఈగలు,ఇతర కీటకాల వల్ల వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు సర్పంచ్ తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా,ఆరోగ్యవంతంగా ఉంచే సంకల్పంతో ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తున్నామని ఆయన అన్నారు.మాటలు కాదు చేతలే మా నినాదం. ప్రజల ఆరోగ్యం,గ్రామ అభివృద్ధి మా బాధ్యత. ప్రజల కోసం,ప్రజలతో కలిసి అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతున్నాం అని పేర్కొన్నారు.

# ఖాన్‌కు శుభాకాంక్షలు



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** అల్లాహ్ దయతో పవిత్ర హజ్ యాత్రను విజయవంతంగా పూర్తి చేసుకుని సౌదీ అరేబియాలోని మక్కా,మదీనా పుణ్య నగరాల నుంచి డాక్టర్ ఎ.ఎ. ఖాన్ సురక్షితంగా స్వదేశానికి చేరుకున్నారు.ఈ సందర్భంగా నల్లగొండలోని ఖాన్ నిసార్ ఆసుపత్రిలో శ్రేయోభిలాషులు మొహమ్మద్ షరీఫ్ నేషనల్,ఎం.ఏ.జలీల్,షకీల్,మొహమ్మద్ ఖాదర్,ఎం.ఏ.పర్వేజ్, సాజిద్, బుర్హాన్ షరీఫ్ తదితరులు ఖాన్‌ను కలిసి పూలమాలతో సత్కరించారు.పవిత్ర హజ్ యాత్రను పూర్తి చేసుకున్నందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# విశ్వబ్రాహ్మణ స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**ప్రజాపక్షం/నార్కట్‌పల్లి :** తెలంగాణ సాధన ఉద్యమం కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన విశ్వబ్రాహ్మణ స్వర్ణకార కులాన్ని ఏ ప్రభుత్వమూ పట్టించుకోవడం లేదని స్వర్ణకార సంఘం రాష్ట్ర నాయకులు చొల్లేటి శ్రీనివాసచారి ఆవేదన వ్యక్తం చేశారు.'ప్రొఫసర్ జయశంకర్ లాంటి మేధావులతో పాటు తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి విశ్వబ్రాహ్మణ స్వర్ణకార కుటుంబానికి చెందినవారు.ఉద్యమంలో ముందుండి పోరాడిన మా కులం నేడు ఆర్థికంగా చితికిపోయింది. రెడీమేడ్ జువెలరీ షోరూంల వల్ల లక్షలాది కుటుంబాలు రోడ్డున పడ్డాయి. కానీ ప్రభుత్వాలు మాత్రం స్వర్ణకారుల సంక్షేమాన్ని గాలికొదిలేశాయి అని విమర్శించారు.విశ్వబ్రాహ్మణ స్వర్ణకార కార్పొరేషన్ ఏర్పాటు చేసి మెటల్ సరఫరా,ఆర్థిక సహాయం అందించాలని,ప్రత్యేక జీవో ద్వారా స్వర్ణకారులను ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

# నూతన ఎంపిడిఓగా వెంకటేశ్వర్లు

**ప్రజాపక్షం/చందంపేట;** నల్గొండ జిల్లా చందంపేట మండల నూతన ఎంపిడివోగా వెంకటేశ్వర్లు బుధవారం బాద్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా మండల అధికారులు ఆయనను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎంఆర్‌పిఎస్ నియోజకవర్గ ఇంచార్జీ, దేవరకొండ రెండవ వార్డు కౌన్సిలర్ పొట్ట మురళి, చందంపేట మండల అధ్యక్షులు అందుగుల సైదులు, గోవర్ధన్, ప్రశాంత్, ఉదయ్, లక్ష్మయ్య అంజి, ఆనంద్, ప్రభాకర్, దేవరాజ్, సూరిలు ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు.

